

వ్యావహారిక భాషోద్యమానికి మూలపురుషుడు

- గిడుగు వెంకట రామమూర్తి

# జన స్వరం

అక్షరమే ఆయుధం

www.janaswaram.com



**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 9642067900



సంపుటి : 1 | సంచిక : 53 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : (8-8-2021) | పేజీలు : 6

/ janaswaramNEWS / 9642067900


### పులిచింతల ప్రాజెక్ట్ నిర్వహణ...

## రక్షణ గాలికొదిలేశారు

### జనసేన నాయకులు నాదెండ్ల మనోహర్



**అమరావతి, (జనస్వరం) :** పులిచింతల ప్రాజెక్ట్ 16వ నెంబర్ గేటు విరిగి పోవడం అత్యంత దురదృష్టకరం. ఇరిగేషన్ ప్రాజెక్ట్ ఎంత సురక్షితంగా ఉందో గేట్లు నాణ్యత, వాటి పని తీరును ద్వారా ప్రాథమిక అంచనాకు వస్తారు. అలాంటిది జల ప్రవాహం ధాటికి గేటు విరిగి పోవడం, అందుకు సంబంధించిన యాంకర్ తెగిపోవడం చూస్తుంటే పులిచింతల ప్రాజెక్ట్ నిర్వహణ, నిర్మాణ అంశాలపై భయాందోళనలు నెలకొంటున్నాయి. ఈ ప్రాజెక్ట్ నిర్మాణం లోపభూయిష్టంగా ఉందని జల వనరుల ఇంజినీరింగ్ నిపుణులు తొలి నుంచి చెబుతున్నా ప్రభుత్వం పట్టించుకోలేదు అనేది వాస్తవం. ప్రభుత్వం డ్యామ్ నిర్వహణ విషయంలో తగినంత శ్రద్ధ చూపకపోవడం వల్ల వచ్చిన దుష్ఫలితమే ఇది. 16వ గేటు విరిగి కొట్టుకుపోయిన క్రమంలో మిగిలిన గేట్లపై ఒత్తిడి పెరిగిపోతుందని ఇది ప్రమాదకరమని నిపుణులు చెబుతున్నా పాలకులు మౌనంగా ఉండటం ఏమిటి? పులిచింతల ప్రాజెక్ట్ భద్రతపై ముఖ్యమంత్రి అత్యవసర సమీక్ష ఎందుకు చేపట్టలేదు? 44 టి.ఎమ్.సి.లు నీటి నిల్వలు ఉన్న ఈ ప్రాజెక్టును ఇప్పుడు ఎలా కాపాడుతారో ప్రభుత్వం నుంచి స్పష్టమైన ప్రకటన విడుదల చేయాలి. పులిచింతలతోపాటూ

మిగతా 2లో...

# నీరజ్ చోప్రాకు జేజేలు

### జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్




**అమరావతి, (జనస్వరం) :** టోక్యో ఒలింపిక్స్ లో ఈటెను మేటిగా విసిరి స్వర్ణాన్ని ముద్దాడిన నీరజ్ చోప్రాను చూసి యావత్ భారతావని గర్విస్తోందని జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్ అన్నారు. జావెలిన్ త్రోలో స్వర్ణం గెలుచుకున్న నీరబ్ చోప్రాకు నా తరఫున, జనసేన పక్షాన హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఒలింపిక్స్ వేదికపై బంగారు పతకాన్ని అందుకొనే మధుర క్షణాల కోసం వేయి కళ్లతో ఎదురుచూస్తున్న భారతీయులకు ఎనలేని ఆనందాన్ని కలిగించినట్లు తెలిపారు. వందేళ్ల తరవాత అథ్లెటిక్స్ లో బంగారు పతకం అందించి అందరి కలను నెరవేర్చారు నీరజ్ చోప్రా, ఆర్మీలో సైనికాధికారిగా సేవలందిస్తున్న చోప్రాకు ఒలింపిక్స్ వేదికపై మువ్వన్నెల పతాకాన్ని రెపరెపలాడించి విజయ గీతికను వినిపించారని అభినందించారు. ఆయన పట్టుదల, క్రీడా నైపుణ్యం ప్రశంసనీయమన్నారు, జావెలిన్ త్రోలో ఫేవరేట్స్‌గా నిలిచిన వారిని సైతం అధిగమించి విజేతగా నిలిచిన నీరజ్ చోప్రాలోని ఆత్మస్థైర్యం, గెలవాలనే తపన కచ్చితంగా క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు. రెజ్లింగ్ లో కాంస్య పతకాన్ని అందించిన బజరంగ్ పునియాకు శుభాభినందనలు తెలియజేశారు. సెమీస్‌లో ఓటమి ఎదురైనా ఏ మాత్రం ధైర్యం కోల్పోకుండా ఆడి తన నైపుణ్యాన్ని చాటారన్నారు. టోక్యో ఒలింపిక్స్ లో వెయిట్ లిఫ్టింగ్, బ్యాడ్మింటన్, బాక్సింగ్, రెజ్లింగ్, హాకీ, జావెలిన్ త్రోల్లో పతకాలు సాధించి యువతరానికి

మిగతా 2లో...


ఇన్సూరెన్స్ బాండ్లు అందజేత 2లో

జనసేనలోకి భారీగా చేరికలు 3లో

జనసేనలోకి ముస్లిం, మైనారిటీ నాయకుల చేరిక 4లో

జనసేనపార్టీ క్రియాశీలక సభ్యులకు కిట్స్ పంపిణీ 5లో


### ప్రజాసమస్యలను పరిష్కారించేందుకు

## ప్రణాళిక సిద్ధం చేయాలి



### జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌తో ప్రధాన కార్యదర్శులు సమావేశం

**అమరావతి, (జనస్వరం) :** జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌తో ప్రధాన కార్యదర్శులు సమావేశం జరిగింది. జనసేన పార్టీ చేపట్టే కార్యక్రమాలు, ఉత్తరాంధ్ర ప్రజల సమస్యలు, వాటి పరిష్కారం కోసం పార్టీపరంగా తీసుకోవాల్సిన చర్యలు తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సూచించారు. పార్టీ ప్రధాన కార్యదర్శులు టి.శివశంకర్, బొలిశెట్టి సత్య పవన్ కళ్యాణ్‌తో

మిగతా 2లో...

## విశాఖ ఉక్కు నిర్వాసితులకు అండగా జనసేన



**విశాఖపట్నం, (జనస్వరం) :** బీజేపీతో ఎన్నికల విషయంలో మాత్రమే జనసేన పొత్తు అని,' సంస్థాగతమైన నిర్ణయాల్లో జనసేన స్టాండ్ ప్రజల పక్షాన వుంటుందని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని శివ శంకర్ స్పష్టం చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ గత కొన్నిరోజులుగా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. దీనిలో భాగంగా జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద జనసేన పార్టీ పార్లమెంటు పొలిటికల్ అఫైర్స్ కమిటి సభ్యులు కోనతాతారావు ఆధ్వర్యంలో నిరసన దీక్ష కార్యక్రమం చేపట్టారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు శివశంకర్, విజయ కుమార్ మాట్లాడారు.

మిగతా 2లో...

(మొదటి పేజీ తరువాయి)

## నీరజ్ చోప్రాకు జేజేలు

క్రీడల వైపు మన విజేతలు ఆసక్తి పెంచేలా చేశారన్నారు. ఇతర విభాగాల్లోనూ క్రీడాకారులు పోరాడిన విధానం ప్రశంసనీయమన్నారు. ఈ ఒలింపిక్స్‌లో దక్కిన పతకాల స్పూర్తితో ప్రభుత్వ క్రీడా విధానంలోనూ గుణాత్మకమైన మార్పు వస్తుందని ఆశిస్తున్నాట్లు తెలిపారు.

## పులిచింతల ప్రాజెక్ట్ నిర్వహణ... రక్షణ గాలికొదిలేశారు

అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టుల పరిస్థితి, అక్కడి రక్షణ చర్యలు, నిర్వహణకు తీసుకున్న చర్యలను తక్షణమే ప్రజలకు వివరించాలి. అదే విధంగా ప్రతి యేటా ప్రాజెక్టుల నిర్వహణపై ఇంజినీరింగ్ నిపుణులతో సోషల్ ఆడిట్ చేయించి ఆ వివరాలను అందరికీ వెల్లడించాలి. రాష్ట్ర పాలకులకు – వ్యక్తిగత ప్రచారం వచ్చే కార్యక్రమాలపై మాత్రమే దృష్టి ఉంటోంది. వాటికే నిధులు మళ్లించి సమీక్షల పేరిట ప్రచారం చేస్తున్నారు తప్ప రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన ప్రాజెక్టులు, వాటి నిర్వహణపై ఎప్పటికప్పుడు సమీక్షలు చేయాలనే శ్రద్ధ లేదు. ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట.. పులిచింతల ప్రాజెక్ట్ గేటు విరిగిపోయి, ప్రాజెక్ట్ ప్రమాదంలో పడటం. గేటు విరిగిపోవడం వల్ల 34 టి.ఎమ్.సి.లు జలాలు సముద్రం పాలవుతున్నాయి. పై నుంచి పులిచింతలకు వచ్చే మరో 15 టి.ఎమ్.సి.లు కూడా సముద్రంలోకే వదిలేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇందుకు కారణం ప్రాజెక్ట్ విషయంలో జలవనరుల శాఖ నిర్లక్ష్యమే. ఇంతటి జల సంపద సముద్రం పాలవడం వల్ల రాబోయే రోజుల్లో ఆ ప్రాంతంలో భూగర్భ జలాలు స్థాయి దిగువకు చేరే ప్రమాదం ఉంది. పులిచింతల ప్రాజెక్టులో ఒక గేటు విరిగితే నీటిని సముద్రంలోకి వదిలివేయవచ్చు... అయితే ప్రాజెక్ట్ మొత్తం ప్రమాదంలో పడితే తలెత్తే ఉత్పాతాన్ని ఊహించడానికే భయమేస్తుంది. గేటు విరిగి తీవ్ర నష్టం జరిగాక డ్యామ్ భద్రతపై కమిటీ వేస్తామని చెప్పడంతో బాధ్యత తీరిపోదు. గత ప్రభుత్వ కాలంలోనే పులిచింతల ప్రాజెక్ట్ నిర్మాణం, నిర్వహణలో లోపాలు ఉన్నాయి... ఇక్కడ రక్షణ చర్యలు సరిగా లేవు అని నీటిపారుదల రంగ నిపుణులు ప్రభుత్వానికి చెప్పినా పట్టించుకోలేదు. ఇప్పుడు ఈ ప్రభుత్వం కూడా నిపుణుల మాటలను పెడచెవిన పెట్టింది. ఇప్పటికైనా పులిచింతలతోపాటు రాష్ట్రంలోని అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్వహణపై శ్రద్ధపెట్టి ప్రత్యేక నిధులు కేటాయించి రక్షణ చర్యలు చేపట్టాలి. పులిచింతల ప్రాజెక్ట్ ఏ మేరకు పదిలం అనేది నిగ్గు తేల్చడంతోపాటు అక్కడి నిర్మాణ, నిర్వహణ లోపాలు ఏ విధంగా చక్కదిద్దాలి అనే విషయాలపై అధ్యయనం చేసేందుకు అత్యున్నత స్థాయి నిపుణుల కమిటీని నియమించాలి. లేని పక్షంలో నిర్మాణ లోపాలతో ఉన్న పులిచింతల ప్రాజెక్ట్ వల్ల దిగువ ప్రాంతాలు ప్రమాద భయంతో బతకాల్సి వస్తుంది.

### ప్రజాసమస్యలను పరిష్కారించేందుకు
## ప్రణాళిక సిద్ధం చేయాలి

సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. ముఖ్యంగా ఉత్తరాంధ్రలో పార్టీ బలోపేతంపై చర్చించారు. ఆ మూడు జిల్లాల్లో ఉన్న సమస్యలు, ప్రజలెదుర్కొంటున్న ఇబ్బందులు, విశాఖ స్టీల్ ప్లాంట్ నిర్వాసితులు, పర్యావరణ సంబంధిత సమస్యలు చర్చకు వచ్చాయి. ఉత్తరాంధ్రలో ప్రజాపోరాట యాత్ర చేపట్టినప్పుడు వివిధ వర్గాల ప్రజలు తామ ఎదుర్కొంటున్న సమస్యలను పార్టీ దృష్టికి తెచ్చారని పవన్ కళ్యాణ్ ప్రస్తావించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ నిర్మాణం వల్ల నిర్వాసితులైనవారికి, భూములు ఇచ్చినవారికి ఇప్పటికీ సెటిల్మెంట్ కాక పరిహారం విషయంలో న్యాయం జరగలేదని.. ఈ అంశంలో పార్టీపరంగా తీసుకోవాల్సిన చర్యలపై తగిన ప్రణాళిక రూపొందించాలని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. అదే విధంగా ఉత్తరాంధ్రలోని మూడు జిల్లాల్లో కొన్నేళ్లుగా పార్టీ జెండా మోస్తున్న కార్యకర్తలను గుర్తించి వారిని పార్టీ సంబంధించిన వివిధ కమిటీల్లో బాధ్యతలు అప్పగించడం ద్వారా పార్టీని మరింతగా పటిష్టం పరచడానికి సమాలోచనలు జరిపారు. ఈ నెల 7వ తేదీన ఉత్తరాంధ్ర ముఖ్యనేతలు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి వారి అభిప్రాయాలను క్రోడీకరించాలని దిశానిర్దేశం చేశారు. ప్రజలకు సేవ చేస్తూ, అన్ని విషయాల్లో అండగా ఉండే విధంగా పార్టీ కమిటీల నియామకం జరగాలని పవన్ కళ్యాణ్ తెలియజేశారు. ఉత్తరాంధ్రలో వివిధ ప్రాంతాల్లో కాలుష్యం కారణంగా ప్రజలు తీవ్ర అనారోగ్యం బారిన పడుతున్నారు.

ఏ కర్మాగారం వల్ల ఎటువంటి పరిస్థితి ఉత్పన్నం అవుతుందో ప్రధాన కార్యదర్శులు పవన్ కళ్యాణ్‌కి వివరించారు. ఈ సమావేశం లో పార్టీ కోశాధికారి ఎ.వి.రత్నం పాల్గొన్నారు.

# ఇన్సూరెన్స్ బాండ్లు అందజేత



**ఆత్మకూరు, (జనస్వరం) :** ఆత్మకూరు నియోజకవర్గం ఇంఛార్జ్ నలిశెట్టి శ్రీధర్ చేతులు మీదుగా ఆత్మకూరు జనసేన పార్టీ క్రియాశీలక కార్యకర్తలకు సంబంధించిన ఇన్సూరెన్స్ కిట్స్ ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలకు అండగా 5 లక్షలు రూపాయలు ఇన్సూరెన్స్‌ను జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కల్పించారన్నారు. జనసేన పార్టీలో క్రియాశీలక సభ్యత్వం వున్న కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందన్నారు. దురదృష్ట వశాత్తూ ఎవరికి అయినా ప్రమాదం జరిగి ప్రాణాలు పోయిన వారి కుటుంబాలకు భరోసా కల్పిస్తుందన్నారు. ప్రతి కార్యకర్తకు 5 లక్షలు రూపాయలు ఇన్సూరెన్స్ కల్పించటం జరుగుతుందన్నారు. అలాగే ప్రమాదం జరిగి హాస్పటల్ లో చికిత్స చేసుకొనే వారికి ఖర్చులు నిమిత్తం 50 వేలు రూపాయిలు ఇవ్వటం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ, కార్యకర్తలకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని, ప్రతి కార్యకర్త పవన్ కళ్యాణ్ కుటుంబ సభ్యులే అని అన్నారు. రాబోయే రోజులలో పార్టీ బలోపేతానికి, అధికారంలోకి రావటానికి ప్రతి ఒకరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఇన్సూరెన్స్ కల్పించినందుకు కార్యకర్తలు పవన్ కళ్యాణ్‌కి అభినందనలు తెలిపారు. మన జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలు ప్రజలందరికి తెలియజేసి, ప్రజల యొక్క సమస్యలను పరిష్కరించే దిశగా జనసేన పార్టీ క్రియాశీలక కార్యకర్తలు, అందరికి అందుబాటులో ఉండాలని, నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జ్ నలిశెట్టి శ్రీధర్ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్ని మండలాలకు చెందిన జనసైనికులు, నాయకులు తదితురులు పాల్గొన్నారు.

## సాగు నీరు విడుదల చేయాలి

### కలెక్టర్‌కి వినతి పత్రం ఇచ్చిన కోటబొమ్మాళి జనసేన నాయకులు



**శ్రీకాకుళం, (జనస్వరం) :** కోటబొమ్మాళి మండలం కురుడు, క్రిస్టిపురం, కన్నెవలస, పంచాయతీలో వంశధార ఎడమ కాలువపై వుండే తారకరామా ఎత్తి పోతల సంఘము ద్వారా 1600 ఎకరాల్లో ఖరీఫ్ సాగుచేసే 2000 మంది రైతులకు అండగా జనసేన పార్టీ కోటబొమ్మాళి మండలం నాయకులు ఎంపీటీసీ అభ్యర్థి పల్లి కోటేశ్వరరావు, చిన్నాల మాధవ రావు కలసి శ్రీకాకుళం కలెక్టర్‌కి, జాయింట్ కలెక్టర్ సుమిత్‌కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. వారు మాట్లాడుతూ వంశధార ఎడమ కాలువు పైన సుమారు 12 లిఫ్ట్ ఇరిగేషన్ ఉన్నాయి. ఈ ఆయకట్టు క్రింద సుమారు 20,000 ఎకరాల్లో ఖరీఫ్ సీజన్లో వరి పండించడం జరుగుతుంది. ఇప్పటి వరకు నీరు విడుదల చేయక పోవడంతో పూర్తిగా వరి, ఆకు నారు మడి పూర్తిగా ఎండిపోయి, చెదలు పట్టి నీరు లేక యెందుకు పనికి రాకుండా పోతుంది. అధికారులు నిర్లక్ష్యం వల్ల పిల్ల కాలువలు ద్వారా వృధాగా సముద్రంలోకి నీరు కలిసి పోతుందని చెప్పడం జరిగింది. కలెక్టర్ స్పందించి 2 రోజుల్లో పరిష్కరిస్తానన్నారు. స్పందించని పక్షంలో జనసేన పార్టీ తరపున రైతులు కోసం పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు, రైతులు తదితురులు పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కు నిర్వాసితులకు అండగా జనసేన

(మొదటి పేజీ తరువాయి)

స్టీల్ ప్లాంట్ ఎవడబ్బ సొత్తు కాదని, 32మంది ప్రాణ త్యాగాలతో ఏర్పడిందని గుర్తు చేశారు. ఎట్టి పరిస్థితులలో విశాఖ ఉక్కుని 'ప్రైవేటు పరం కానివ్వం అన్నారు. ఈ దీక్షలో బొలి శెట్టి సత్య, పంచకర్ల సందీప్, గడసాల అప్పారావు, కార్యదర్శి బి సత్యనారాయణ, ఎలమంచిలి నియోజకవర్గం ఇంఛార్జ్ సుందరపు విజయ కుమార్, జి.అప్పారావు నగర కార్యదర్శి, ప్రశాంతి మహిళ కార్యదర్శి, పితాని బాస్కర్ రావు, స్టీల్ ప్లాంటు భూనిర్వాసితుల సంఘం అధ్యక్షుడు, బిఎస్ వి నర్సింగ రావు సభ్యుడు, 22వ వర్డ్ కార్పొ రేటర్ మూర్తి యాదవ్, 64వ వార్డ్ కార్పొరేటర్ దల్లిగోవింద 33వ వర్డ్ ఇంఛార్జ్ బి గోపికృష్ణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదల కోసమే పనిచేస్తున్న జనసేన

### కృష్ణా జిల్లా జనసేన అధ్యక్షుడు బండ్రెడ్డి రామకృష్ణ



**మచిలీపట్నం, (జనస్వరం) :** పేద మధ్యతరగతి ప్రజల కోసమే జనసేన పార్టీ నిరంతరం పనిచేస్తుందని కృష్ణా జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ అన్నారు. మచిలీపట్నం జనసేన పార్టీ కార్యాలయం లో జనసేన క్రియాశీల సభ్యులు కిట్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశయ సాధన ప్రకారం పార్టీ ముందుకు వెళుతుందన్నారు. క్రియాశీల సభ్యులు మరణించినట్లయితే 5 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్, గాయాలైతే 50 వేలరూపాయలు 24 గంటల్లో అందజేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. జనసేన పార్టీ సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. ప్రజల గుండెల్లో రోజురోజుకీ జనసేన పార్టీ ఆదరణ పెరుగుతుందన్నారు. అధికార ప్రతినిధి లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ నేటి ప్రజా వ్యతిరేక రాష్ట్ర విధానాల పట్ల ప్రజలు అసంతృప్తితో ఉన్నారని, ప్రజలు జనసేనని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు గడ్డం రాజు జనసేన పార్టీ నాయకులు వంపుగడవల చౌదరి, సమీర్ నాలుగో వార్డు కార్పొరేటర్ పినిశెట్టి ఛాయా దేవి,వేణు, పెద్ద యాదర సర్పంచి గళ్ళ తిమోతి, నరేష్ సమీర్, జనసైనికులు పాల్గొన్నారు.

### పార్టీ భవిష్యత్తు కార్యాచరణపై
## శక్తివంచన లేకుండా పని చేయాలి



**ఉరవకొండ, (జనస్వరం) :** ఉరవకొండ మండల పరిధిలోని పెన్నహోబిలం లో వెలసిన శ్రీ లక్ష్మి నర సింహా స్వామిని జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గౌతమ్ కుమార్ దర్శించుకొని, స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జనసైనికులు ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన యొక్క భవిష్యత్తు కార్యాచరణపై పార్టీ ఆదేశాల ప్రకారం ప్రతి ఒక్కరు సైనికులుగా శక్తివంచన లేకుండా పనులు చేయాలన్నారు. నియోజకవర్గ స్థాయిలో మీటింగ్ ఏర్పాటు చేసి మండల గ్రామ స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసి జనసేన పార్టీని బలోపేతం చేసే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి ప్రజల పక్షాన జనసేన పార్టీ పోరాటాలను చేస్తుందని, ప్రజలలో నమ్మకం తీసుకురావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చంద్రశేఖర్, విజయ్, యుగంధర్,అజయ్, మల్లికార్జున, రాజేష్, ఓబులేసు, విశ్వనాథ్, అబ్దుల్, తదితరులు పాల్గొన్నారు.

# జనసేనలోకి భారీగా చేరికలు



**తణుకు, (జనస్వరం ) :** పశ్చిమ గోదావరి జిల్లా, తణుకు మండలం, కోమరవరం గ్రామం నుండి సుమారు 30 మంది జనసేనపార్టీ లోకి చేరారు. వారిని కండువా కప్పి తణుకు నియోజకవర్గం ఇంఛార్జ్ విడివాడ రామచంద్ర రావు ఆహ్వానించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ రాజకీయం డబ్బుతో ముడిపడిన వ్యవస్థ అని రాజకీయలవైపు కన్నెత్తి చూడలంటేనే భయపడేవారిని సైతం ఎంతో మంది యువకులకు ఆవకాశం కల్పించిన పార్టీ జనసేన అని అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే యువతలో ప్రశ్నించేతత్వం రావాలని అప్పుడే అవినీతి జరగకుండా పారదర్శకంగా అభివృద్ధి పనులు సక్రమంగా జరుగుతాయని తెలిపారు. నేటి వ్యవస్థ మార్పుకోసం జరుగుతున్న ఉద్యమాల్లో యువతరమే సింహభాగంగా సాగుతుందని భావి భారత నిర్మాణం యువత చేతుల్లోనే ఉందని గుర్తుచేశారు. దేశానికి యువత ప్రధాన సంపద బలమైన ఆయుధం లాంటి వారని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అని అన్నారు. నియోజకవర్గంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా ముందుగా స్పందించి పరిష్కారం చెప్పేది ఒక్క జనసేన మాత్రమేనన్నారు. మొన్న గ్రామ పంచాయితీ ఎన్నికల్లో జనసేన పార్టీ సాధించిన విజయాలు నిజాయితికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో తణుకు నియోజకవర్గం జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పన్నులతో ప్రజలపై పెనుభారం

### గుంటూరు జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు



**గుంటూరు, (జనస్వరం) :** వైసీపీ పాలనలో నిత్యావసరాల వస్తువులపై వీరబాధుడు పథకం మాత్రం విజయవంతంగా అమలవుతోందని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు ఎద్దేవా చేశారు. ఆదివారం గుజ్జనగుండ్ల సెంటర్లో జనసేన నాయ కుడు చేజర్ల శివకుమార్ ఆధ్వర్యంలో మూలధనం ఆధారిత పన్ను పెంపుపై నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఆస్తిపన్ను, చెత్తపన్ను వంటి నిర్ణయాలతో ప్రజలు నడ్డి విరుస్తున్న ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కార్పొరేటర్ పద్మావతి జనసేన నాయకులు ఆళ్ల హరి, నక్కల పంశీ, పద్మావతీ, సుంకే శ్రీనివాస్, ప్రసాద్, నాగరాజు, శిఖా బాలు, గుర్రాల కోటేశ్వర రావు, శెట్టి వెంకటేశ్వర్లు, చిమట చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## ఒంగోలులో "జనంలోకి జనసేన"



**ఒంగోలు, (జనస్వరం) :** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాలు మేరకు మరియు ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు షేక్ రియాజ్ సూచన మేరకు ఒంగోలులోని 15వ డివిజన్లో "జనంలోకి జనసేన" కార్యక్రమంతో ప్రజా సమస్యలు తెలుసుకోవడం జరిగింది. ముఖ్యంగా ఈ డివిజన్లో ప్రజల నుంచి తెలుసుకున్న సమస్యలు ధరల పెరుగుదల, ఆస్తి పన్ను, చెత్త పన్ను పెంపు, డ్రైనేజీ సమస్య,పెన్షన్ లు రావటం లేదని ప్రజలు తమ సమస్యలను జనసేన నాయకుల దృష్టికి తీసుకొని వచ్చారు. ఈ ప్రభుత్వానికి పన్నులు మీద వున్న శ్రద్ద మౌలిక సదుపాయాలు కల్పించడంలో శ్రద్ద లేదని స్థానిక ప్రజలు జనసేన నాయకులు దృష్టికి తీసుకొని వచ్చారు. ఈ సమస్యల మీద రానున్న రోజుల్లో ఒంగోలు నియోజకవర్గంలో జనసేన ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని జిల్లా అధికారుల దృష్టికి సమస్యలు తీసుకొని పోయి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్, కళ్యాణ్ ముత్యాల, తెలగంశెట్టి సుబ్బారావు, చెరుకూరి ఫణి, ఈదుపల్లి మని, భూపతి రమేష్, బొందిల మధు, గిరి ఈదుపల్లి, శంకర్, చంగళశెట్టి సుధాకర్, జొన్న వెంకట్, తోట శబరి, తిరుమలశెట్టి నాని, నరేష్, నరేష్ గంధం, నవీన్ పవర్, షాలు, శ్రీను, సాయి చిన్న, సాయి ఐనబత్తిన, నితిన్ నాయుడు, మరియు జనసేన జిల్లా కార్యదర్శి శ్రీదేవి బొందిల, జనసేన సంయుక్త కార్యదర్శి అరుణ రాయపాటి, ప్రమీల, కోమలి, శిరీష కోసూరి,వాసుకి నాయుడు, తన్నీరు ఉష తదితరులు పాల్గొన్నారు.

## జనసేన కార్యకర్తల ఆత్మీయ సమావేశం



**పుట్టపర్తి, (జనస్వరం) :** ఓబులదేవరచెరువు మండలం కొండకమార్ల పంచాయతీలో కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరిగింది. వారు మాట్లాడుతూ నియోజకవర్గములో జనసేన పార్టీ బలోపేతమే ధ్యేయంగా, జనసేన శ్రేణులను ఉత్తేజపరుస్తూ నిర్వహిస్తున్న జనసేన కార్యకర్తల ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించడం జరిగినది. జనసేన నాయకులు మాట్లాడుతూ జనసైనికులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, కార్యకర్తలు ఎవరు అధైర్యపడవద్దంటూ జనసైనికులకు భరోసానిస్తూ భవిష్యత్తులో పార్టీ బలోపేతానికి అందరూ కలసి ఏకతాటిపైకి వచ్చి కృషిచేయాలని కార్యకర్తలకు నిర్దేశించారు. ఈ కార్యక్రమానికి హాజరై జయప్రదం చేసిన ప్రతి ఒక్క జన సైనికులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అలాగే ఓబులదేవరచెరువు మండలం కొండకమార్ల పంచాయతీ గ్రామాలలో ఉన్న ప్రజా సమస్యలపై దృష్టి పెట్టి సమస్యల పరిష్కారం కోసం కృషి చెయ్యాలని, పార్టీని గ్రామ స్థాయిలో బలోపేతం చేయాలని, త్వరలో పార్టీ మండల కమిటీలు వేస్తారని మండల నాయకుడు మేకల ఈశ్వర్ తెలపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొండబోయన సతీష్, బాబా, కేశవ నాయక్, శ్రీను, ప్రసాద్, నవీన్, బాలు, బాబ్ జాన్, తదితురులు పాల్గొన్నారు.

### జనసేన నిరసనకు

## సమస్య పరిష్కారం చూపిన అధికారులు



**పామర్రు (జనస్వరం) :** రెండు రోజుల క్రితం పామర్రు గ్రామంలోని చల్లపల్లి రోడ్డు గోతులు పడి అధ్వానంగా మారిందని జనసేన పార్టీ ఇంఛార్జ్ తాడిశెట్టి నరేష్ స్థానిక ప్రజలతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. జనసేన చేపట్టిన నిరసనకు అధికారులలో చలనం వచ్చి వెంటనే యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేసి సమస్యలు పరిష్కరిస్తున్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు నరేష్‌కి ధన్యవాదములు తెలిపారు. మీద్వారా మా సమస్యకు పరిష్కారం లభించిందని, స్థానిక ప్రజలు అన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంఛార్జ్ నరేష్ మాట్లాడుతూ నియోజకవర్గంలో చాలా సమస్యలు ఉన్నాయని, వాటిని కూడా పరిష్కరించాలని లేనిపక్షంలో ప్రజల పక్షాన పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాంలో నియోజకవర్గ జనసైనికులు కూనపరెడ్డి సుబ్బారావు, కొప్పురాతి శ్రీకాంత్, క్రాంతి, లంక, కిషోర్, వీరస్వామి, అంజిబాబాబు తదితరులు పాల్గొన్నారు.

### జనసేన కువైట్ సేవా సమితి ఆధ్వర్యంలో

## పవన్ కళ్యాణ్ జన్మదిన మాసోత్సవాలు



**రాజంపేట, (జనస్వరం) :** జనసేన కువైట్ వారు పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా 30 రోజుల ముందే 30 ప్రాంతాల్లో 30 సేవ కార్యక్రమాలలో భాగంగా రాజంపేటలో మొదటి సేవా కార్యక్రమం ప్రారంభించారు. నందలూరు మండలంకి సంబంధించిన దివ్యాంగుల జాతీయ క్రికెట్ క్రీడా కారుడు శివకోటికి జనసేన కువైట్ వారి సహకారంతో నందలూరు జన సైనికుల ఆధ్వర్యంలో 15000 రూపాయలు ఆర్థిక ప్రొత్సహం జనసేన రాష్ట్ర కార్యదర్శి రాజంపేట పార్లమెంటరీ ఇంఛార్జ్ ముఖరం చాంద్ చేతుల మీదగా శివ కోటికి అందించారు. అలాగే కేక్ కటింగ్ చేసి ముందస్తు జన్మదిన వేడుకలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## గ్రామ సమస్యలు పరిష్కరించండి

### ఈఓఆర్డీ శివరామయ్యకి వినతి పత్రం



**బనగానపల్లె, (జనస్వరం) :** బనగానపల్లె గ్రామ పంచాయతీలోని పలు సమస్యలపై ఈఓఆర్డీ శివరామయ్యకి జనసేన పార్టీ తరఫున వినతి పత్రం ఇవ్వడం జరిగింది. జనసేన పార్టీ నాయకులు భాస్కర్ మాట్లాడుతూ పట్టణంలోని చాలా చోట్ల కాలువల నిర్వహణ సరిగ్గా లేదని వర్షాల వల్ల నీరు నిల్వ ఉండటం వలన పలు రోగాలకు కారణం అవుతుందని, వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని డెంగ్యూ, మలేరియా లాంటి రోగాల బారిన పడకుండా పట్టణంలో చాలా చోట్ల బ్లీచింగ్ పౌడర్ చల్లెలా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు శివరామిరెడ్డి, కాశీం, అజిత్, జనార్ధన్, బాబా ఫక్రుద్దీన్, సింహాద్రి తదితురులు పాల్గొన్నారు.

## ఎన్నారైలు నిర్మిస్తున్న ఇంటిని పరిశీలించిన జనసేన నాయకులు గోవిందరావు



**వీరవాసరం (జనస్వరం) :** మత్సపురి గ్రామ పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో జనసేన పార్టీ విజయోత్సవ ర్యాలీలో జరిగిన అల్లర్లలో జనసేన 5వ వార్డు మెంబర్ "చింతా అనంతలక్ష్మి" ఇల్లు అకారణంగా అధికారి పార్టీ వారు ధ్వంసం చేయ టం వలన వారు ఆర్థికంగా నష్టపోయిన వారికి పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ ఇంఛార్జ్ కొటికలపూడి గోవిందరావు చొరవతో జనసేన పార్టీ తరపున జనసేన నాయకులు, ఎన్నారై జన సైనికులు, దాతల సహకారంతో నిర్మిస్తున్న ఇంటిని ఆయన పరిశీలిం చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జన సైనికులు తదితురులు పాల్గొన్నారు.

## జనసేన కార్యకర్తల ఆత్మీయ సమావేశం



**పుట్టపర్తి, (జనస్వరం) :** ఓబులదేవరచెరువు మండలం కొండకమార్ల పంచాయతీలో కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ నియోజకవర్గములో జనసేన బలోపేతమే ధ్యేయంగా, జనసేన శ్రేణులను ఉత్తేజపరుస్తూ నిర్వహిస్తున్న జనసేన కార్యకర్తల ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు. జనసేన నాయకులు మాట్లాడుతూ జనసైనికులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, కార్యకర్తలు ఎవరు అధైర్యపడవద్దంటూ జనసైనికులకు భరోసానిస్తూ భవిష్యత్తులో పార్టీ బలోపేతానికి అందరూ కలసి ఏకతాటిపైకి వచ్చి కృషిచేయాలని కార్యకర్తలకు నిర్ధేశించారు. ఈ కార్యక్రమానికి హాజరై జయప్రదం చేసిన ప్రతి ఒక్క జన సైనికులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అలాగే ఓబులదేవరచెరువు మండలం కొండకమార్ల పంచాయతీ గ్రామాలలో ఉన్న ప్రజా సమస్యలపై దృష్టి పెట్టి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని, పార్టీని గ్రామ స్థాయిలో బలోపేతం చేయాలని, త్వరలో పార్టీ మండల కమిటీలు వేస్తారని మండల నాయకుడు మేకల ఈశ్వర్ తెలపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొండబోయన సతీష్, బాబా, కేశవ నాయక్, శ్రీను, ప్రసాద్, నవీన్, బాలు, బాబ్ జాన్, తదితురులు పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంతాల్లో జనసేన పర్యటన



**శ్రీకాకుళం (జనస్వరం) :** శ్రీకాకుళం జిల్లా, ఆముదాలవలస నియోజకవర్గం బూర్జ మండలంలో వున్న గిరిజన ప్రాంతాల్లో నివసిస్తున్న చదువుకొన్న వారు ఉద్యోగాలు లేక, రిజర్వేషన్లు తగ్గడం వలన యువత వెనకపడి ఇంటికి పరిమతం అవుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న జనసేన కార్యకర్తలు కొత్తకోట నాగేంద్ర ఆధ్వర్యంలో వాళ్ళు నివసిస్తున్న ప్రాంతాల్లోకి నేరుగా వెళ్ళి యువతకి అండగా ఉంటాం అని హామీ ఇచ్చారు. వారు ఉద్యోగానికి కానీ, ఆర్మీకి వెళ్లిన, దరఖాస్తుకి నగదు చాలకపోయిన, గ్రామంలో సమస్యలు ఉన్నా, మీకు ఎప్పుడు జనసేన అందుబాటులో ఉంటుంది. భావితరాల భవిష్యత్‌కు జనసేన ఒక పునాది అని కార్యకర్తలు అన్నారు. వాళ్లతో గ్రామంలో ఉన్న సమస్యలు అడగడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోరుకొండ మల్లేశ్వరావు, అంపిలి, విక్రమ్, గేదెల, వాసు, రుద్ర, ప్రదీప్, తులాగాపు మౌళి, దూబ సంగంనాయుడు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతం కృషి చేయాలి



**చెన్నేకొత్తపల్లి (జనస్వరం) :** రాప్తాడు నియోజకవర్గం బసంపల్లి గ్రామ జనసేన పార్టీ సభ్యులు, జనసేనపార్టీ ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన రెడ్డిని అనంతపురం జిల్లా అధ్యక్షులు శ్రీటి.సి. వరుణ్‌ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అలాగే క్షేత్ర స్థాయిలో ఉన్న సమస్యల గురించి వివరించారు. రాబోయే రోజుల్లో జనసేన పార్టీ సిద్దాంతాలను, పవన్‌కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లెలా ప్రణాళికలు రూపొందించేలా చర్చించారు. పార్టీ బలోపేతం కోసం క్షేత్ర స్థాయిలో వివిధ కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో బసంపల్లి జనసేన సర్పంచ్ అభ్యర్థి గిరక శివయ్య, నారాయణస్వామి, గోపి, హరి, నాగేంద్ర, ప్రవీణ్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# జనసేనలోకి ముస్లిం మైనారిటీ నాయకుల చేరిక



**నెల్లూరు సిటీ, (జనస్వరం) :** నెల్లూరు సిటీ, 15వ డివిజన్, బాలాజీ నగర్ ప్రాంతానికి చెందిన ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ ఖాదర్ బాషా, స్థానిక మైనారిటీ యువత 50 మంది కలసి జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు. స్థానిక అన్నపూర్ణ అపార్టుమెంట్ సమీపంలో జరిగిన చేరికల కార్యక్రమంలో కేతంరెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ కులాలను మతాలను కలుపుకుని పోవడం అనే జనసేన పార్టీ సిద్ధాంతాన్ని మెచ్చి మైనారిటీ యువత పార్టీలో చేరడం జరిగిందన్నారు. జనసేన పార్టీలో పొలిట్ బ్యూరో నుండి అనేక పదవుల్లో ముస్లింలకు పెద్ద పీట వేయడం జరిగిందన్నారు. తమ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కి ముస్లిం మైనార్టీలంటే ఎనలేని ప్రేమాభిమానాలు ఉన్నాయన్నారు. ఒక్క ఛాన్స్ ఇవ్వండన్న జగన్ రెడ్డికి అందరూ అండగా నిలబడి ఛాన్స్ ఇచ్చాక జరుగుతున్న ప్రభుత్వ పరిపాలన తీరుని ప్రజలు తట్టుకోలేకపోతున్నారని, ప్రజా ధనాన్ని పప్పు బెల్లాలు పంచినట్లు పంచి వృథా చేస్తూ, ఇప్పుడు ఉద్యోగులకు జీతాలు ఇవ్వడానికి, పథకాలకు డబ్బులు సర్దడానికి చెత్తకి కూడా పన్నులు వేసే పరిస్థితికి రాష్ట్రాన్ని దిగజార్చారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 2024లో వేరే ప్రత్యామ్నాయం లేదని, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రజలందరి ఆశీస్సులతో ఖచ్చితంగా ముఖ్యమంత్రి అవుతారన్నారు. నెల్లూరు సిటీలో గతమెంతో వైభవంగా ఉన్న ముస్లిం మైనారిటీల పరిస్థితి ప్రస్తుతం ఓటు బ్యాంకు రాజకీయంగా మారిపోయిందని, మైనారిటీలలోనే వర్గాలను సృష్టించి వైసీపీ నాయకులు అభివృద్ధి అనేదే లేకుండా చేస్తున్నారని దుయ్యబట్టారు. ఇటీవల ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇచ్చిన నామినేటడ్ పదవుల్లో కూడా నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అయిన మంత్రి అనిల్ కుమార్ యాదవ్ ముస్లిం మైనారిటీలకు అన్యాయం చేసారని తెలిపారు. జనసేన పార్టీ అధికారంలోకి వచ్చి పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి అయితేనే అన్ని వర్గాలకు సమాన న్యాయం జరుగుతుందని ఆ దిశగా అందరం కృషి చేద్దామని నూతనంగా చేరిన మైనారిటీ సోదరులను కేతంరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పావుజెన్ని చంద్రశేఖర్ రెడ్డి, శ్రీను ముదిరాజ్, మోష, శ్రీకాంత్ యాదవ్, గణేష్, హేమంత్ రాయల్, ముస్లిం మైనారిటీ యువత ఖాలేషా, రబ్బాని, గయాజ్, జహీర్ తదితరులు పాల్గొన్నారు.

## కిలిమంజారోపై జనసేన జెండా

### అధిరోహించి ఎగురవేసిన జనసేన నాయకులు డి. మల్లికార్జున రావు



**అమరావతి, (జనస్వరం) :** కిలిమంజారో పర్వతం అధిరోహించి జన సేన జెండాను ఎగురవేసిన డి.మల్లికార్జున రావుని కత్తర్ లో ఉన్న మా ఎన్నారై జనసేన నాయకులు, వారు మేము కలిసి వారిని అభినందనలు తెలిపి సన్మానించడం జరిగింది. ఈ సంధర్బంగా మల్లికార్జునరావు మాట్లాడుతూ, పవన్ కళ్యాణ్ లాంటి నాయకులు దొరకటం మనం చేసుకొన్న పుణ్యం. అన్యాయం రాజ్యం ఏలుతున్నప్పుడు ప్రశ్నించే ప్రజా గొంతుక పవన్ కళ్యాణ్‌దే. ప్రజలకు, రేపటి తరాలకు బంగారు భవిష్యత్ ఇచ్చే నాయకుడు కేవలం పవన్ కళ్యాణ్ మాత్రమే. 2024 ఎన్నికలలో జనసేన పార్టీ ప్రభుత్వాన్ని స్థాపించేలాగా సైనికులు కృషి చేయాలని, రానున్న రోజుల్లో మరొక సాహసం చేసి విన్నూతనంగా జనసేన జెండా ఖ్యాతి ప్రపంచానికి తెలిసేలా ప్రయోగం చేస్తున్న అని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య కారకులైన జనసేన లక్ష్మీకాంత్‌కి ధన్యవాదాలు తెలుపుతూ, సన్మానం చేసిన మా కత్తర్ కార్యవర్గ సభ్యులుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీకే.దొర, శ్రీకాంత్ కొమ్ముల, వీరబాబు, సత్యం, బుంగకోటి బాబు, సుందరపు నరేంద్ర, కింగ్ రాజు, జానకి రాము, జనసైనికులు తదితురులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సమస్యలపై దృష్టి సారించాలి



**ఎమ్మిగనూరు, (జనస్వరం) :** దివ్యాంగుల సమస్యలపై దృష్టి సారించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన ఎమ్మిగనూరు మండల జనసేన పార్టీ అధికార ప్రతినిధి రాహుల్ సాగర్. ఆయన నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు రుణాల విషయాలు అయితేనేమి, ఉద్యోగ విషయాలు అయితేనేమి, ప్రభుత్వం ఇస్తున్న పథకాలు అయితేనేమి సరిగ్గా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దివ్యాంగులకు సంబంధించి బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ, బ్యాంకుల ద్వారా ఇచ్చే రుణాలు అయితేనేమి, అధే విధంగా పెళ్లి చేసుకున్న ప్రతి దివ్యాంగుడుకి ఇచ్చే పథకం అర్హులైన ప్రతి ఒక్క దివ్యాంగుడికి అందే విధంగా ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయన కోరారు.

## స్టీల్‌ప్లాంట్‌పై ప్రభుత్వం సమాధానం చెప్పాలి

### జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి కూసంపూడి శ్రీనివాస్



**అమరావతి, (జనస్వరం) :** విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశంలో వైకాపా ఉత్తుత్తి డ్రామాలాడుతుందని, ఆ పార్టీ ఎంపీలు గాల్లో కత్తులు తిప్పుతున్నారే తప్ప రాజ్యాంగబద్ధ ప్రయత్నాలు చేయడం లేదని జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి కూసంపూడి శ్రీనివాస్ విమర్శించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తాడేపల్లి నుంచి లేఖలు రాస్తూ ఉన్నారే గానీ, ఢిల్లీ వెళ్లి ప్రధానిని కలిసి స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా ఎందుకు ప్రయత్నించడం లేదో చెప్పాలన్నారు. రాష్ట్ర ప్రజలకు వైకాపా ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ వ్యవహారంపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తక్షణమే అన్ని పార్టీలు, ప్రజా సంఘాలను కలుపుకొని అఖిలపక్షం ఏర్పాటు చేయాలని కూసంపూడి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు.

## నిధుల దుర్వినియోగం చేస్తున్నారు



**నర్సీపట్నం, (జనస్వరం) :** నర్సీపట్నం మున్సిపాలిటీలో ఆసరా పథకం ప్రారంభోత్సవం పేరిట రూ. 12లక్షల రూపాయులు దుర్వినియోగం అయ్యాయని నర్సీపట్నం నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త రాజాన వీరసూర్యచంద్ర విశాఖ జిల్లా కలెక్టర్ మల్లికార్డున్‌కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ నర్సీపట్నం మున్సిపాలిటీలో జరుగుతున్న అవకతవకలపై వివరించామన్నారు. దీనిపై స్పందించిన కలెక్టర్ వెంటనే విచారణ జరిపిస్తామని హామీ ఇచ్చారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం గ్రామీణ అధ్యక్షుడు చక్రవర్తి, జనసేన నాయకులు వెంకట రమణ, శ్రీను పాల్గొన్నారు. అలాగే నర్సిపట్నం మున్సిపాలిటీ 9వ వార్డు జనసేన కౌన్సిలర్ అద్దేపల్లి సౌజన్య, జనసేన టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్ ఆధ్వర్యంలో నర్సీపట్నం మున్సిపాలిటీలో ఆసరా పథకం ప్రారంభోత్సవం సందర్భంగా రూ. 12లక్షల రూపాయులు దుర్వినియోగం అవడంపై నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయంలో ఫిర్యాదు చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ నర్సీపట్నం మున్సిపాలిటీలో జరుగుతున్న అవకతవకలపై వివ రించాలని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు జనసేన ఇంఛార్జ్ పంచాడ హరినాధ్, నాయకులు శ్రీను పాల్గొన్నారు.

# జనసేనపార్టీ క్రియాశీలక సభ్యులకు కిట్స్ పంపిణీ

**నెల్లూరు నగరం, (జనస్వరం) :** జనసేన జిల్లా కార్యాలయంలో నెల్లూరు సిటీలో పూర్తయిన క్రియాశీలక సభ్యత్వ కిట్స్ ను నెల్లూరు జిల్లా కమిటీ సభ్యుల సమక్షంలో క్రియశీలక సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, ఉపాధ్యక్షులు బద్దెపూడి సుధీర్, సిటీ నాయకులు సుజయ్ బాబు మాట్లాడుతూ, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన క్రియాశీలక సభ్యత్వ నమోదు సిటీలో దాదాపు 1100 మంది పైచిలుకుతో పూర్తి చేయటం శుభప్రదం అని, ఈ కార్యక్రమం ఇంతటి విజయం సాధించడానికి జిల్లా అధ్యక్షులు చెన్నారెడ్డి మనుక్రాంత్ కార్యదక్షతే కారణమనీ తెలిపారు. తన వ్యక్తిగత సంపాదన నుంచి కార్యకర్తల శ్రేయస్సు నిమిత్తం కోట్ల రూపాయలు ఇచ్చిన ఘనత జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌దే అనీ, ఈ సభ్యత్వంతో పాటు సభ్యులకు ఇచ్చిన భీమాసౌకర్యంతో ప్రమాదం జరినపుడు, వైద్యం నిమిత్తం రూ50000లు ప్రాణహాని జరిగినప్పుడు కుటుంబ సభ్యులకు రూ 500 000 ఇస్తూ పార్టీ తరపున భరోసా కల్పిస్తున్నామని, దేశంలో మరే రాజకీయ పార్టీల్లో లేని సౌకర్యం జనసేన పార్టీ కలగజేసింది. రానున్న రోజుల్లో అన్నీ నియోజకవర్గాల్లో క్రియాశీలక సభ్యత్వాలు పూర్తి చేసి బలమైన కమిటీలు ఏర్పరుచుకొని, కరోనా కష్టకాలంలో ఇబ్బంది పడుతున్న




సామాన్య ప్రజల ఆర్థిక కష్టాలను సైతంలెక్క చేయక పన్నులతో బాదుతూ పీడిస్తున్న ప్రభుత్వంతో పోరాటానికి సామాన్యుడికి అండగా నిలుస్తామనీ తెలిపారు. జిల్లా ప్రధానకార్యదర్శి గునుకుల కిషోర్, నెల్లూరు నగర నాయకులు సుజయ్ బాబు, ఉపాధ్యక్షులు, సుధీర్ బద్దిపూడి, జిల్లా ప్రధాన కార్యదర్శి, మేకల ప్రవీణ్ కుమార్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మున్వర్ భాష, కార్యదర్శి, పసుపర్తి కిషోర్, సంయుక్త కార్యదర్శులు, పూసల లక్ష్మిమల్లేశ్వరరావు, ప్రశాంత్ గౌడ్ లీలా మోహన్, జనసేన పార్టీ నాయకులు సుల్తాన్ బాషా, షాజహాన్, తదితర నాయకులు జనసేన పార్టీ కార్యకర్తలు జనసైనికులు తదితురులు పాల్గొన్నారు.

## కార్యకర్తల శ్రేయస్సు.. ముఖ్యమే



**గుడివాడ, (జనస్వరం) :** కృష్ణా జిల్లా, గుడివాడ నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ క్రియాశీలక కార్యకర్తలకు జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్ చేతుల మీదుగా ఇన్సూరెన్స్ కిట్లును క్రియశీలక సభ్యులకు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రతిష్మాత్మకంగా ప్రారంభించిన క్రియాశీలక సభ్యత్వము, తన వ్యక్తిగత సంపాదన నుంచి కార్యకర్తల శ్రేయస్సు నిమిత్తం కోట్ల రూపాయలు ఇచ్చిన ఘనత జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌దే అని అన్నారు. ఈ సభ్యత్వంతో పాటు సభ్యులకు ఇచ్చిన భీమాసౌకర్యంతో ప్రమాదం జరినపుడు, వైద్యం నిమిత్తం రూ50000లు ప్రాణహాని జరిగినప్పుడు కుటుంబ సభ్యులకు రూ 500000 ఇస్తూ పార్టీ తరపున భరోసా కల్పిస్తున్నామని, దేశంలో మరే రాజకీయ పార్టీల్లో లేని సౌకర్యం జనసేన పార్టీ కలగజేసింది. రానున్న రోజుల్లో అన్నీ నియోజకవర్గాల్లో క్రియాశీలక సభ్యత్వాలు పూర్తి చేసి బలమైన కమిటీలు ఏర్పరుచుకొని, కరోనా కష్టకాలంలో ఇబ్బంది పడుతున్న సామాన్య ప్రజల ఆర్థిక కష్టాలను సైతంలెక్క చేయక పన్నులతో బాదుతూ పీడిస్తున్న ప్రభుత్వంతో పోరాటానికి సామాన్యుడికి అండగా నిలుస్తామనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కొదమల గంగాధర రావు, సందు పవన్, ఆర్.కె, కందికొండ దుర్గా శ్రీను, వడ్డది లక్ష్మీ కాంత్, ఇంటూరి గజేంద్ర, కాట్రగడ్డ అరవింద్, సాయి పవన్, శ్రీను,అయ్యప్ప, జనసేన పార్టీ కార్యకర్తలు జనసైనికులు తదితురులు పాల్గొన్నారు.

## తెలంగాణలో క్రియాశీలక సభ్యత్వ కిట్ల పంపిణీ

**హైదరాబాద్, (జనస్వరం) :** హైదరాబాద్‌లోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో తెలంగాణ రాష్టానికి సంబంధించిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కిట్ల పంపిణీ ప్రక్రియని ప్రారంభించిన జనసేపార్టీ తెలంగాణ ఇంఛార్జ్ నేమూరి శంకర్ గౌడ్, పోలిట్ బ్యూరో సభ్యులు అర్హం ఖాన్ రాష్ట్ర నాయకులు శ్రీ.రామ్ తాళ్లూరి. అనంతరం శంకర్ గౌడ్ మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నిరంతరం కార్యకర్తల సంక్షేమం గురించి ఆలోచిస్తారన్నారు. అందులో భాగంగా తెలుగు రాష్ట్రాల కార్యకర్తల భద్రత కోసం ఇన్సూరెన్స్ కొరకు కోటి రూపాయలు తన సొంత డబ్బులు ఇచ్చిన గొప్ప ప్రజానాయకులు అని అన్నారు. అలాంటి నాయకుని అడుగుజాడల్లో మనం అందరం పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో జిల్లాల వారీగా జనసేన క్రియాశీలక సభ్యత్వం చేసుకున్న అందరికి అందచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ వీర మహిళ చైర్మన్ మండపాక కావ్య, రాష్ట్ర యూత్ వింగ్ అధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, రాష్ట్ర స్టూడెంట్ వింగ్ అధ్యక్షులు సంపత్ నాయక్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రాధారం రాజలింగం, వరంగల్ జిల్లా ఇంఛార్జ్ సుమన్, నల్గొండ అధ్యక్షులు నాగేశ్వర రావు గార్లు తదితురులు పాల్గొన్నారు.



## జనసేన కువైట్ సేవా సమితి ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ జన్మదిన మాసోత్సవాలు



**రైల్వే కోడూరు, (జనస్వరం) :** జనసేనాని పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు 30 రోజులు 30 సేవ కార్యక్రమాల్లో భాగంగా 2వ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా బ్రాహ్మణ వికలాంగుల కుటుంబానికి ఆర్థిక సహాయం అందించటం జరిగింది. కడప జిల్లా, రైల్వే కోడూరులో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకల్లో భాగంగా బ్రాహ్మణ వికలాంగుల కుటుంబాలకు ఉప్పుటూరు పవన్‌కి 5,000 వేల రూపాయలు ఆర్థిక సాయం, తిరుమల శెట్టి, చిన్న, ముత్యాల, కిషోర్‌కి నెల రోజులకు సరిపడే నిత్యావసర సరుకులు జనసేన పార్టీ రాష్ట కార్యదర్శులు తాతంశెట్టి నాగేంద్ర, సయ్యద్, ముఖరం చాంద్ చేత అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

**3వరోజు కార్యక్రమం**



జనసేన పార్టీ కువైట్ ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ మాస దిన పుట్టిన రోజు వేడుకల సందర్భంగా మూడవ రోజు జనసేన పార్టీ కువైట్ జనసైనికుడు ఆలీ షేక్, కుంచా శంకర్ సహకారంతో కడపజిల్లా రైల్వే కోడూరులోని జనసేన కార్యకర్త షేక్ నజీరుద్దీన్ సతీమణి రషీద్ రోడ్డు ప్రమాదానికి గురైన సందర్భంగా వారి వైద్యం ఖర్చులకు జనసేన వీరమహిళలు, జనసేన మహిళా సర్పంచ్ చేతుల మీదుగా 7000 వేల రూపాయలు ఆర్దీక సాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి ముఖరంచాన్, తాతంశెట్టి నాగేంద్ర ప్రత్యేక ఆహ్వానితులుగ రాగా ఈ కార్యక్రమాన్ని ముందుండి జనసేన నాయకులు రెడ్డి ప్రసాద్ నడిపించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన వీరమహిళలకు, నాయకులకు ప్రతి ఒక్కరికి జనసేన పార్టీ కువైట్ టీం తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

**4వరోజు కార్యక్రమం**



జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకల్లో భాగంగా జనసేన పార్టీ కువైట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 30 రోజులు 30 సేవా కార్యక్రమాలో భాగంగా, రైల్వేకోడూరు మండలం మైసూరు వారిపల్లె గ్రామానికి చెందిన బల్లెపల్లి శ్రీనివాస్ ఆర్థిక సహకారంతో అదే గ్రామంలోని పారిశుద్ధ కార్మికుల కుటుంబాలకు నిత్యావసర వస్తువులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ ముఖరం చాంద్ గారు ముఖ్య అతిథిగా విచ్చేసి నిత్యావసర వస్తువులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మర్రి రెడ్డిప్రసాద్, ముత్యాల కిశోర్, బాలిశెట్టి వెంకటేష్, తిరుమల శెట్టి త్యాగరాజు, పగడాల మణిప్రసాద్, శ్రీకారం ప్రకాశ్, సవరం సాయి, సినాకులు సిద్ధూ, దాసరి రాజా, బల్లెపల్లె మదన్, సాధు సాయిచంద్, బల్లేపల్లి సంజీవ, సినాకులు నరేష్ మరియు గ్రామస్థులు పాల్గొనడం జరిగింది.

38

# జనసేనపార్టీ బలోపేతం దిశగా మాడుగుల జనసైనికులు

**మాడుగుల, (జనస్వరం) :** నియోజకవర్గ పరిధిలో చీడికాడ గ్రామంలోని శివాలయం దగ్గర జనసైనికులు సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో పార్టీ బలోపేతం కోసం, జనసేన పార్టీ సిద్దాంతాలను, పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి బలంగా ఎలా తీసుకెళ్లాలి అనే విషయాలపై చర్చించారు. ఈ సమావేశ కార్యక్రమంలో ప్రస్తావించిన కొన్ని ముఖ్య విషయాలు.

జనసేన పార్టీ కార్యాలయం ఏర్పాటు గురించి. మాడుగుల, చీడికాడ, దేవరాపల్లి, కోటపాడు నాలుగు మండలాలకు అందుబాటులో ఉంటుందని చీడికాడ గ్రామంలో పార్టీ కార్యాలయం ఏర్పాటు చేయడమైనదని వివరించారు. ఆగష్టు 12న చీడికాడ ఎమ్మార్వో ఆఫీసు దగ్గరలో పార్టీ కార్యాలయం ఏర్పాటు చేయడానికి



నిశ్చయించుకున్నారు. కళ్యాణ్ ఆశయాలు ,సిద్ధాంతాలు నచ్చి పార్టీలో పనిచేస్తున్నామని, మనమంతా ఎటువంటి మనస్పర్ధలు పడకుండా, రాగద్వేషాలు లేకుండా, ఐకమత్యంతో ఒక కుటుంబంలా అన్నదమ్ములవలె కలిసుండాలని, నిస్వార్ధంగా పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేయాలని చర్చించారు. పార్టీకి సంబంధించినవి, మన గ్రామాలలో ఉన్న సమస్యల గురించి గ్రూపుల్లో వివరించమని చర్చించడం జరిగింది. ఈనెల 12న చీడికాడలో మన జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం. కనుక మన జనసైనికులు అందరూ హాజరవ్వాలని, ఎవరైతే అటు టిడిపి కానీ ఇటు వైసిపి పార్టీలకుకానీ దూరంగా ఉంటూ మధ్యస్థంగా ఉన్నవారిని మన పార్టీ సిద్ధాంతాలను విపులంగా వివరించి వారిని మన పార్టీ లోనికి ఆహ్వానించాలని చర్చించడమైనది. ఇంతవరకు మన నియోజకవర్గంలో చేరికలు జరగలేదు. ఇంతకంటే చేరికలను ఆహ్వానించడానికి మంచి సమయం ఉండదని, ఈ సందర్భంగా చేరికలను ఆహ్వానిస్తే బావుంటుందని చర్చించడమైనది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని సమన్వయ పరచడానికి ప్రతి మండలానికి నలుగురు నుంచి ఎనిమిది మందిని నియమించడం జరిగింది. ఇప్పటికే చాలా గ్రామాల నుంచి వస్తు సహాయం, ధన సహాయం ఇస్తామని స్వయంగా ప్రకటించారు.

## అనారోగ్య బాధితునికి ఆర్థిక సాయం



**అమరావతి, (జనస్వరం) :** జనసేన ఎన్నారై సేవా సమితి కువైట్ వారి ఆధ్వర్యంలో మన జనసేనాని కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా జరుగుచున్న 30 రోజులు 30 ప్రాంతాల్లో 30 సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. చంద్రగిరి నియోజకవర్గం ఎర్రావారిపాలెం మండలం తోటి హరిజనవాడకి చెందిన కుటుంబం తిరుపతి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అత్యవసర పరిస్థితిలో కంచన శ్రీకాంత్‌ని కోరడం జరిగింది. ఆయన వెంటనే స్పందించి మనోహర్ ద్వారా వారికి సహాయం అందేలా చేశారు. వారికి 10 వేల రూపాయలు మన సేవా సమితి సభ్యులు మొగిలిశెట్టి మనోహర్ పంపించారు. ఈ సహాయాన్ని మన జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు, చిత్తూరు జిల్లా అధ్యక్షులు డా. పసుపులేటి హరిప్రసాద్, రిటైర్డ్ ఇన్స్పెక్టర్ కృష్ణయ్య, హేమంత్, ఆనంద్, క్రాంతి, మునిష్, పార్థు, చిన్న రాయల్, కీర్తి చేతుల మీదుగా అందించడం జరిగినది.

## జనసేన ఎన్నారై సేవా సమితి (కువైట్) ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ జన్మదిన వారోత్సవాలు

**1వ రోజు సేవా కార్యక్రమాలు**



జనసేన ఎన్నారై సేవా సమితి (కువైట్ ) వారి ఆధ్వర్యంలో జరుగు పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు సందర్బంగా జరుగుచున్న 30 రోజులు 30 ప్రాంతాల్లో 30 సేవా కార్యక్రమాల్లో భాగంగా మొదటి కార్యక్రమం పీలేరులో జన సైనికుడికి ఆర్థిక సహాయంగా రామచంద్ర నాయక్, దామోదర్ నాయుడు, విజయ్, ప్రభాకర్ పంపిన 30 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది.

**2వ రోజు సేవా కార్యక్రమాలు**

జనసేన ఎన్నారై సేవా సమితి కువైట్ అధ్యక్షులు రామచంద్ర నాయక్ నేతృత్వంలో



రైల్వేకోడూరు నియోజకవర్గంలో గుండాల పల్లి గ్రామంలో పగడాల అంజన్ కుమార్ ఆధ్వర్యంలో అంజన్ కుమార్ నాన్న చెంగయ్య జ్ఞాపకార్థంతో ఐదుగురి పేద మహిళలకు కుట్టు మిషన్లు ఆర్థిక సహాయం అందించారు. జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతం శెట్టి నాగేంద్ర, చిట్వేలి జనసేన నాయకులు మాదాసు నరసింహ చేతుల మీద అందజేయడం జరిగింది.

**3వ రోజు సేవా కార్యక్రమాలు**

అమరావతి, (జనస్వరం) : జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ 50వ పుట్టినరోజు పురస్కరించుకొని కువైట్ లో ఉన్న జనసేన



ఎన్నారై సేవా సమితి కువైట్ సభ్యులు ఆగస్టు 4వ తేదీ నుంచి సెప్టెంబర్ 2వ తేదీ వరకు 30 రోజులు 30 ప్రాంతాలలో 30 సేవా కార్యక్రమాలు చేపడుతూ నిరుపేదలకు వైద్య విద్య, స్వయం ఉపాధి పలు సహాయాలు చేయడం ప్రారంభించారు. మూడవ కార్యక్రమంగా కడప జిల్లా చిట్వేలు మండలం కేస్ అగ్రహారం హరిజన వాడలో 50 మంది నిరుపేద కుటుంబాలకు నిత్యావసర పంపిణీని జనసేన ఎన్నారై సేవా సమితి కువైట్, జనరల్ సెక్రటరీ అయిన దండు చంద్రశేఖర్ వారి నాన్న దండు వెంకటేష్ జ్ఞాపకార్థంతో ఈ సహాయాన్ని అందించడం జరిగింది.

## సుగాలి ప్రీతి కుటుంబానికి ఆర్థిక సాయం



**కర్నూలు, (జనస్వరం) :** పాశవిక దాడిలో అశువులు బాసిన కర్నూలు పట్టణానికి చెందిన సుగాలి ప్రీతి కుటుంబం ఆర్థిక ఇబ్బందులు చూసి చలించిన గల్ఫ్ – జనసేన నాయకలు ఆ కుటుంబానికి అండగా ఉండేందుకు సుగాలి పార్వతమ్మకు రూ.50,000/– నగదును గల్ఫ్ – జనసేన ప్రతినిధులు మాదాసు నరసింహ, గుంటూరు జిల్లా నుంచి యర్రగోపుల జయదీప్ అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా యర్రగోపుల జయదీప్ మాట్లాడుతూ జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో గల్ఫ్ జనసేన తరపున చందక రామ్ దాస్, బాణావతి రామచంద్ర నాయక్, కేసరి త్రిమూర్తులు, పగడాల అంజన్ కుమార్, కంచన శ్రీకాంత్ సహాయ సహకారాలతో కర్నూలు వచ్చి సుగాలీ ప్రీతీ కుటుంబ సభ్యులకు నగదును అందజేయడం జరిగిందని తెలిపారు. మాదాసు నరసింహ మాట్లాడుతూ సమాజ సేవే లక్ష్యంగా పేదలకు, ఆపదలో ఉన్నవారికి గల్ఫ్ జనసేన పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా జనసేన పార్టీ నాయకులు షేక్ అర్షద్, అరిగెల నాగేష్, మామిళ్ల సురేష్, ఓబులేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైఫల్యాలే అస్త్రంగా పనిచేయాలి

**అనంతపురం జిల్లా జనసేన అధ్యక్షులు టిసి.వరుణ్ దిశానిర్దేశం**

**అనంతపురం, (జనస్వరం) :** జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలు, ఆలోచనలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లి ప్రభుత్వ వైఫల్యాలే అస్త్రంగా వేనిచేస్తూ పార్టీని పటిష్టం చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు టిసి. వరుణ్ నూతన సభ్యులకు దిశానిర్దేశం చేశారు. స్థానిక రామ్‌నగర్‌లోని ఆకాష్‌మల్లన్న కార్యాలయంలో జనసేన పార్టీ జిల్లా తొలి కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి, జనసేనకార్యక్రమాల నిర్వహణ కమిటీ రాష్ట్ర కార్యదర్శి భవాని రవికుమార్ హాజరయ్యారు. ఈ సంద ర్భంగా చిలకం మధుసూదన్‌రెడ్డి మాట్లా డుతూ, అనంత జిల్లాలో అధికార పార్టీ అరాచకాలు అధికమయ్యాయన్నారు. ప్రజా సొమ్ముతో అమలు చేస్తున్న సంక్షేమ పథకాల నిర్వహణలో పక్షపాత వైఖరి అవలంభిస్తున్నారని మండిపడ్డారు. జిల్లాలో జనసేన నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడం శుభపరిణామన్నారు. నూతన కార్యవర్గ సభ్యులు వేళూసుకు పోయిన సమన్యలపై పోరాటాలు చేసేందుకురాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై, ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. జనసేన జిల్లా అధ్యక్షులు టిసి.వరుణ్ మాట్లాడుతూ, ఎక్కడికక్కడ



ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతునే ప్రజలకు జనసేన అండగా ఉందన్న భరోసా ఇవ్వాలన్నారు. కార్యకమంలో ఉపాధ్యక్షు లు జయరామిరెడ్డి, అంకె ఈశ్వరయ్య, ప్రధాన కార్యదర్శులు అబ్దుల్, పత్తి చంద్రశేఖర్, కే.నాగేంద్ర, దాసరి రామాంజనే యులు, కార్యదర్శు లు రాపా ధనుంజయ, ఇండ్ల కిరణ్‌కుమార్, గౌతం, లహరి చౌప్ప చంద్ర శేఖర్, మణికంఠ, రమ ణ, వి.సురేష్, సంజీవ రాయుడు, కోన చంద్ర శేఖర్, లక్ష్మీనర సయ్య, సిద్దు, సంయుక్త కార్యదర్శులు, కదిరి ఇంఛార్జ్ భైరవ ప్రసాద్, హిందూపురం ఇంఛార్జ్ ఆకుల ఉమేష్, రాప్తాడు ఇంఛార్జ్ సాకే పవన్ కుమార్, మహిళా నాయకురాలు పచ్చ బొట్ల పద్మా, రూప పాల్గొన్నారు.

## పులిచింతల ప్రాజెక్ట్ ఘటన బాధాకరం

**జగ్గయ్యపేట, (జనస్వరం) :** కృష్ణాజిల్లా, జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలో గల పులిచింతల ప్రాజెక్ట్ నందు ఎగువ నుండి వస్తున్న భారీ వరదకు తెల్ల వారుజమున 3 గం. ప్రాంతంలో భారీ వరదకు ప్రాజెక్ట్ 16వ గేట్ విరిగిపడిన ఘటన చోటు చేసుకు ంది. మరి ఈ ఘటన కారణంగా లోతట్టు ప్రాంత ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని ఈమని కిషోర్ కుమార్ తెలియచేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరి గత వారం పది రోజులుగా ఎగువ నుండి వస్తునటువంటి భారీ వరద కారణంగా ఈ ఘటన చోటు చేసుకుందని, ముందుగా అప్రమత్తం అవాల్సిన బాధ్యత ప్రాజెక్ట్ అధికారులది, ప్రభుత్వంపై ఉన్నదని, ఆ విషయంలో పూర్తిగా విఫలం అయ్యారని తెలియచేశారు. ప్రాజెక్టు విషయంలో గత ప్రభుత్వ పాలకుల అసమర్థత మూలంగా, ఇంజినీర్ల మూలంగా నాణ్యత లేని నిర్మాణం జరిగిందని, దాని మూలంగా ఈ ఘటన చోటుచేసుకుందని, దిగువన ఉన్న గ్రామ ప్రజలు ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకుని ఉండాల్సిన అవసరం వచ్చిందన్నారు. మా జనసేన అధ్యక్షుల వారు అందుకే సమాజంలో ముందు చూపు ఉన్న వ్యవస్థ అవసరమని అంటారని ఆయన తెలియచేసారు. మరి ఇప్పటికైనా ప్రభుత్వం కొన్ని ముందస్తు చర్యలు చేప ట్టి లోతట్టు ప్రాంతాలు అయినటువంటి వేదాద్రి, ముక్త్యాల, రావిరాల గ్రామాలకు గత సంవత్సరం లాగా కాకుండా ముందుగానే తక్షణ చర్యలు చేపట్టవ లసిందిగా జనసేన పార్టీ తరుపున ప్రభుత్వాన్ని మేము కోరుకుతున్నాము అని తెలియచేసారు.

## జనసేన అభివృద్ధికి శ్రమించాలి

**రాజమండ్రి అర్బన్ ఇంచార్జ్ సత్యనారాయణ**

రాజమహేంద్రవరం, (జనస్వరం) : తూర్పు గోదావరి జిల్లా సంయుక్త కార్యదర్శి గెడ్డం నాగరాజు ఆధ్వర్యంలో స్థానిక 37వ డివిజన్ ఎంఎస్ఆర్ రాజు, సునీత దంపతులు ఆటో బుల్లి మిత్ర బృందం మహిళలు, యువకులు, అధిక సంఖ్యలో సిటీ ఇంచార్జ్ అనుశ్రీ చేతుల మీదుగా పార్టీలో జాయిన్ అయ్యారు. వారికి జనసేన పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. అను శ్రీ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల దృశ్య ప్రజలు పడుతున్న ఇబ్బందులు, నిత్యవసర ధరల పెరుగుదల వలన ప్రజలు జీవన విధానం సాగించలేక సామాన్యులు రోజు గడవలేక ఎన్నో రకాలుగా ఇబ్బందులు పడుతున్నారన్నారు.

ప్రజలకి అందుబాటులో జనసైనికులు తమవంతు సహాయ సహకారాలతో ప్రజల్లో నిత్యము ఉండి వారి యొక్క సమస్యలపై దృష్టిసారించాలని తెలియజేశారు. ప్రభుత్వం వెంటనే పెరిగిన ధరలను నియంత్రించా లని ప్రజా శ్రేయస్సు కొరకు ఇకపై ధరలు పెరగకుండా తగ్గ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు జామి సత్యనారాయణ, తేజోమూర్తులు, సంయుక్త కార్యదర్శి ప్రసాద్, జనసేన సీనియర్ నాయకులు పైడి రాజు, ముమ్మిడి నాగరాజు, లక్ష్మి, తేజస్విని, గుత్తుల బుల్లి, విన్న వాసు, చోలంగి కొండబాబు, వీరబాబు, గుణం శ్యామ్ సుందర్, చౌకొండ మురళి, లక్ష్మణ్, నవీన్, బాసరబోయిన దుర్గా ప్రసాద్, కుంది రాము, చోడే శివ, నున్నం శివ, రాంబాబు, చిరంజీవి, బాబులు, రిషి తదితరులు పాల్గొన్నారు.


జనస్వరం

అక్షరమే ఆయుధం

www.janaswaram.com

**పాఠకులకు మనవి**

జనస్వరం ఈ – వార్తపత్రిక (వార సంచిక) నందు మీ వాణిని వినిపించాలనుకుం టున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటన లను మన వార్తా పత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా..? మీ సమ స్యలను మా పత్రికలో విన్నవించుకోవాలని అనుకుంటున్నారా..? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ కింది వాటిని పంపించండి

వాట్సాప్ / టెలిగ్రామ్ – 9642067900

జీ మెయిల్ – janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్ సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తా ప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా, చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము..

phone pe / google pay

UPI id : janaswaram@ybl